# 34

# బాప్తిస్మమిచ్చు యోహాను మరణము

## (14:1-12)

యేసు పరిచర్య తృణీకరింపబడుట గూర్చిన ఇతివృత్తము మత్తయి 11వ మరియు 12వ అధ్యాయములలో చర్చింపబడినట్లు చూసాము. 13వ అధ్యాయంలోని ఉపమానముల తరువాత, 14వ అధ్యాయం మొదలుకొని 17వ అధ్యాయం వరకు, ప్రజలు యేసు యెడల ప్రదర్శించిన అదనపు ప్రతిస్పందనలను నివేదించుటపై గ్రంథ పాఠము తన దృష్టిని కేంద్రీకరించుచున్నది. యేసు చెప్పుచుండిన ఉపదేశములను వినుచు, ఆయన చేయుచుండిన అద్భుతకార్యములను వీక్షించుచు నుండిన ప్రజలు నిదానముగానే అయినా సుస్పష్టంగా రెండు గుంపులుగా చీలిపోవుచుండిరి: ఒకటి, ఆయనను మెస్సీయాగా అంగీకరించుచుండినవారు మరియు అంగీకరించనివారు; రెండవది, ఆయనను అంగీకరించుచుండినవారు మరియు తృణీకరించుచుండినవారు. ఈ విభజన యేసు ఇంతకు మునుపే ఉపమానముల ద్వారా వివరించుచు తెలియజెప్పిన విభజించు ఖడ్గమును ప్రతిబింబించుచున్నది.[1]

ఈ అధ్యాయములో యేసు, మూడు వెవ్వేరు దృష్టికోణములలో పరిగణింపబడుచున్న విషయము మనముందుంచబడుచున్నది. మొదటిదిగా, యేసు, మృతులలో నుండి లేపబడిన యోహానైయుండెనని చతుర్థాధిపతియైన హేరోదు తలంచాడు (14:1-12). రెండవదిగా, యేసు, వారి ఆకలిని తీర్చువాడు, బాధలను తొలగించువాడు, మరియు వారి వ్యాధులను స్వస్థపరచగల నరరూపము దాల్చిన ఒక మెస్సీయాయై యున్నాడని జనులు భావించుచుండిరి (14:13-21, 34-36). మూడవదిగా, ఆయన నీళ్లపై నడుచుచు వచ్చుచుండినప్పుడు, ఒక భూతమై యున్నాడని శిష్యులు తప్పుడుగా తలంచారు, కానీ ఆయన దేవుని కుమారుడై యున్నాడని అటుతరువాత గుర్తించారు (14:22-33).

ఒక విధంగా చూచినట్లయితే, బాప్తిస్మమిచ్చు యోహాను మరణము, పొంచియుండిన యేసు మరణమునకు ముందుఛాయయై యుండినది. యోహాను మరియు యేసు ఇద్దరు కూడ ఒకే విధంగా హింసింపబడ్డారు, ఒకే విధంగా ఒకరిని గూర్చి మరొకరు గొప్పగా ప్రశంసించారు, వారి సొంత ప్రజల తృణీకరింపబడుటకు ఒకే విధంగా వారి యొద్దకు వచ్చారు (14:1-12).[2]

### యేసు గూర్చి హేరోదు కలిగియుండిన తప్పుడు దృష్టికోణము (14:1, 2)

**1ఆ సమయమందు చతుర్థాధిపతియైన హేరోదు యేసునుగూర్చిన సమాచారము విని**
**2-ఇతడు బాప్తిస్మమిచ్చు యోహాను; అతడు మృతలలోనుండి లేచియున్నాడు; అందువలననే అద్భుతములు అతనియందు క్రియారూపకములగుచున్నవని తన సేవకులతో చెప్పెను.**

**వచనము 1. ఆ సమయమందు**-ఈ పదజాలము, ఉపాఖ్యానములను జోడించుటకు మత్తయి వ్రాసిన సువార్తలో ప్రయోగింపబడిన ఒక సర్వసాధారణమైన

పదజాలమై యున్నది (11:25; 12:1); అది ఖచ్చితమైన ఒక దినవృత్తాంతమును ఆవశ్యముగా సూచింప నవసరము లేదు. అట్లయినప్పటికిని, ఈ ఉపాఖ్యానము ప్రాతిపదికపూర్వకముగా దీనికి ముందటి ఉపాఖ్యానముతో ముడిపడియున్నది. నజరేతులో, "ఈ జ్ఞానమును, ఈ అద్భుతములను ఇతనికెక్కడనుండి వచ్చినవి?" అని ఆశ్చర్యముతో ప్రశ్నించారు (13:54). హేరోదు ఈ ప్రశ్నకు ఇచ్చిన సమాధానము సరైనది కానప్పటికిని, ఇది మొదటి వచనము మరియు రెండవ వచనములో సంబోధింపబడినది.

**చతుర్థాధిపతియైన హేరోదు** అని ఇచ్చట గుర్తింపబడిన పరిపాలకుడు, హేరోదు అంతిపయయై యుండెను. మహా హేరోదు మరణానంతరము, ఆతని వీలునామాలోని కేటాయింపుల ననుసరించి, ఆతని రాజ్యము ఆతని ముగ్గురు కుమారుల మధ్య విభజింపబడినది.

అర్కెలాయు, యూదయ, సమరయ, మరియు ఇదూమయ ప్రదేశములకు పాలకుడుగా నియమింపబడెను. యోసేపు, మరియ, మరియు యేసు ఐగుప్తులో నుండి తిరిగి వచ్చినప్పుడు యూదయ దేశమును పరిపాలించుచుండిన రాజు ఇతడే. ఆతని దురంతమైన స్వభావమునకు భయపడినవారును, స్వప్నములో హెచ్చరింపబడినవారునై, యోసేపు తన కుటుంబముతో గలిలయలోని నజరేతునకు తిరిగి వచ్చాడు (2:22, 23).

రెండవ హేరోదు ఫిలిప్పు, ఉత్తరమున నుండిన ప్రదేశములకు (Trachonitis, Ituraea, Gaulanitis, Batanea, and Auranitis) పాలించునట్లు నియమింపబడెను. గలిలయ మరియు పెరియ దేశములు కలిసియుండి, ఈ రెండు ప్రదేశములకు మధ్య నుండిన ప్రాంతము హేరోదు అంతిపయకు ఇవ్వబడెను. అర్ఖెలాయునకు "ప్రాంతీయ పాలకుడు" ("ప్రజా పరిపాలకుడు") అను అధికారపూర్వక బిరుదు ఇవ్వబడగా, అంతియొపయ మరియు రెండవ ఫిలిప్పునకు "చతుర్థాధిపతి" లేక, "నాలుగవ భాగమునకు పరిపాలకుడు" (లూకా 3:1) అను బిరుదులివ్వబడినవి.[3] ఈ రెండవ పదము యువరాజు లేక ఒక రాజు కంటె లేక ఒక ప్రాంతీయ పాలకుని కంటె తక్కువ ప్రభావముగల పాలకుడనునది సామాన్య అర్థమై యున్నది.

హేరోదు అంతిపయ, మహా హేరోదుకు తన మూడవ సతీమణి, మాల్తేస్, సమరయ స్త్రీకి పుట్టిన సంతానమై యుండెను. అనగా, అతనిలో యూదుల రక్తము తన తండ్రి కంటె తక్కువగా నుండినదని అర్థము. హేరోదు అంతిపయ పెరియ మరియు గలిలయ ప్రాంతములను క్రీ.పూ. 4 మొదలుకొని క్రీ.శ. 39 వరకు పరిపాలించాడు. ఈ పరిపాలనా కాలములో, యేసు నజరేతులో జీవించిన కాలము మరియు ఆయన చేసిన పరిచర్య కాలము కలిసియున్నవి.

క్రొత్త నిబంధనలో హేరోదు అంతిపయ, మహా హేరోదుతో సహా, ఇతర హేరోదులందరి కంటె ఎక్కువ పర్యాయములు పేర్కొనబడి యున్నాడు. ప్రస్తుత గ్రంథపాఠములో, బాప్తిస్మమిచ్చు యోహాను మరణములో అతడు ప్రధాన పాత్ర వహించాడు (14:1–12). రోమా ప్రభుత్వ రెండవ తీర్పు సమయంలో పిలాతు యేసును పంపించిన పరిపాలకుడు కూడ ఇతడే. ఈ కూటమి గూర్చిన వర్ణణాత్మకమైన ఒక కథనమును లూకా సమకూర్చుచున్నాడు (లూకా 23:6–12). యేసును ప్రశ్నించినందునుబట్టి హేరోదు అంతిపయ అమితంగా ప్రసన్నముచెందాడు గనుక పిలాతు యేసును వ్యక్తిగతముగా

అనుకూలమైన ఒక అనుగ్రహము నిమిత్తము పంపించాడని భావించాడు. పిలాతు చేపట్టిన ఈ చర్య ఎంతో కాలంగా వారిరువురి మధ్య నెలకొని యుండిన వివాదమును నయం చేసింది. యేసు గూర్చి వినియుండినందునుబట్టి, ఆయన ఒక అద్భుతకార్యమును చేయుచుండగా కళ్లారా చూడవలెనని హేరోదు ఎంతో కాలంగా ఆశించాడు. హేరోదు అడుగుచుండిన ప్రశ్నలకు సమాధాన మిచ్చుటకు యేసు నిరాకరించినప్పుడు, అతడు యేసును తన సైనికుల చేతికప్పగించాడు. వారు యేసు యెడల ఏవగింపుతో ప్రవర్తించారు, ఏమాత్రమును కనికరము లేకుండా ఎగతాళి చేసారు, ఆ తరువాత హేరోదు యేసును మరలా పిలాతు నొద్దకే పంపించాడు.

హేరోదు **యేసును గూర్చిన సమాచారము విని** అని మత్తయి రచించుచున్నాడు. "సమాచారము" (*akoē*) అను పదమును "ఖ్యాతి" (KJV) లేక "నివేదనలు" (NIV) అని కూడ అనువదింపవచ్చును. ఈ పదము మత్తయి వ్రాసిన సువార్తలో ఇంతకు మునుపు కూడ, "ఆయన కీర్తి సిరియ దేశమంతటను వ్యాపించెను" అను ఘోషణలో (4:24) అగుపించుచు, ఆయన కీర్తి వ్యాపించిన ప్రదేశములో పాలస్తీనా దేశమంతయు కలిసియున్నదని అర్థమీయవచ్చును (4:24, 25పై గల వ్యాఖ్యానమును చూడు). మార్కు మరియు లూకా సువార్తలలో, హేరోదు యేసును గూర్చిన సమాచారము విన్నాడను విషయము శిష్యులకప్పగింపబడిన పరిమితమైన కార్యభారము సందర్భములో, అనగా యేసు అధికారముతో అపొస్తలులు రోగులను స్వస్థపరచుచు, దయ్యములను వెళ్లగొట్టుచుండిన సందర్భములో, పేర్కొనబడి యున్నది (మార్కు 6:12–14; లూకా 9:6, 7). ఈ నివేదికల మూలాధారము గూర్చి ఈ గ్రంథపాఠము ఏమియు తెలియజెప్పుట లేదు. హేరోదు పాలనాధికారమునకు ముఖ్యపట్టణము, తిబెరియ, కపెర్నహూము నుండి గలిలయ సముద్ర తీరమునకు అతి సమీపములో ఉండినది. యేసు పరిచర్య గూర్చిన సమాచారము, అతని గృహనిర్వాహకుడగు కూజా ద్వారా హేరోదుకు అందియుండవచ్చును. యేసుకు ఉపచారము చేయుచు ఆయనతో కూడ పయనించిన స్త్రీలలో కూజా భార్య కూడ ఉండినది (లూకా 8:1–3).[4] మనయేను, హేరోదు మరియు క్రైస్తవ మహోద్యమముతో సంబంధము కలిగియుండిన మరొక వ్యక్తియై యున్నాడు, ఈయన యేసును బహుశా అటుతరువాత అంగీకరించియుండవచ్చునని చెప్పుకొనబడుచున్నది (అపొస్తలుల కార్యములు 13:1).

**వచనము 2**. యేసు అతి తరుచుగా "మనుష్యకుమారుడు" అంటూ తనను గూర్చియే మాటలాడుచుండగా, ఆయనను చుట్టుముట్టి యుండినవారు నానావిధములైన ఇతర గుర్తింపులను అంగీకరించుచు, వాటిని ఆయనకు ఆరోపించుచుండిరి. "మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారు?" అని యేసు తన శిష్యులనడిగినప్పుడు (16:13), వారిచ్చిన మొట్టమొదటి సమాధానము, "బాప్తిస్మమిచ్చు యోహాను" (16:14). యేసు, మృతులలో నుండి లేచిన బాప్తిస్మమిచ్చు యోహానై యున్నాడను ప్రజాదరణ పొందిన అభిప్రాయమును హేరోదు అంగీకరించాడు (మార్కు 6:14–16; లూకా 9:7–9). గనుక హేరోదు తన సేవకులతో, **ఇతడు బాప్తిస్మమిచ్చు యోహాను; అతడు మృతులలో నుండి లేచియున్నాడు, అందువలననే అద్భుతములు అతనియందు క్రియారూపకములగుచున్నవి** అని చెప్పాడు.

సంపూర్ణ సమాచారముగాని వివరాలుగాని తెలియనివారు మరియు మూఢవిశ్వాసముగలవారు అనేక హేతువులనుబట్టి ఇటువంటి తుది అభిప్రాయమును

కల్పించుకొనవచ్చును: (1) వారి వయస్సులలో యేసు మరియు యోహాను ఒకరితో మరొకరు సమీపస్థులైయుండిరి. యేసు, యోహాను కంటె ఆరు మాసములు మాత్రమే చిన్నవాడు (లూకా 1:26, 56, 57). (2) వారి పరిచర్యలు ఒకదానితో మరొకటి అతివ్యాప్తమైనవై యుండినవి (3:13; యోహాను 3:30). (3) యోహాను మరియు యేసు ఒకే సందేశమును ప్రబోధించారు: "మారుమనుస్సు నొందుడి, పరలోక రాజ్యము సమీపించి యున్నది" (3:2; 4:17). (4) యోహాను తన జీవితకాలమంతటిలోను ఏ ఒక్క అద్భుతకార్యమునైనను చేయలేదు (యోహాను 10:41),[5] కానీ యేసు గొప్ప గొప్ప సూచకక్రియలు చేయుచుండెను. ఒకనిని విడచి వెళ్లిపోయిన ఆత్మలు మానవాతీతమైన శక్తులను ఆవరించుటకు తిరిగి వచ్చినవను అభిప్రాయము ఆ కాలములో ప్రబలముగా ప్రబలి యుండినదని హేరోదు ప్రతిపాదన ప్రస్తావించుచున్నది. ఈ దృష్టికోణం చొప్పున, యోహాను శక్తివంతమైన శక్తితో మృతులలో నుండి లేచాడనియు, ఆ శక్తిచేతనే అతడు ఇప్పుడు చర్చింపబడుచున్న కార్యములను చేసాడనియు హేరోదు తర్కించుచుండెను.[6]

అపరాధిత్వ భావముగల మనస్సాక్షినిబట్టియే హేరోదు యేసును గూర్చిన ఒక తుది అభిప్రాయమును ఏర్పరచుకొన్నాడనుటలో ఎటువంటి సందేహము లేదు, ఏలయనగా బాప్తిస్మమిచ్చు యోహానును హేరోదు అన్యాయముగా హతమార్చాడు. ఇది హేరోదు యొక్క స్వతఃసిద్ధ స్వభావమునుబట్టి చేయబడినది యుండవచ్చును. జాక్ పి. లూయిస్ ఇలా సూచించుచున్నాడు, జో సీఫస్ రచనల ప్రకారము, "మహా హేరోదు తాను వధించిన తన కుమారులు అలెగ్జాండర్ మరియు అరిస్టోబ్యులస్‌ల భూతముల చేత తానే సదా తరుమబడుచుండెను."[7]

## యోహాను పట్టబడుట మరియు ఆయన మరణము (14:3–12)

**3-4ఏలయనగా–నీవు నీ సోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను ఉంచుకొనుట
న్యాయము కాదని యోహాను చెప్పగా, హేరోదు ఆమె నిమిత్తము యోహానును పట్టుకొని
బంధించి చెరసాలలో వేయించి యుండెను. 5అతడు ఇతని చంప గోరెను గాని
జనసమూహము ఇతనిని ప్రవక్తయని యెంచినందున వారికి భయపడెను. 6అయితే హేరోదు
జన్మదినోత్సవము వచ్చినప్పుడు హేరోదియ కుమార్తె వారిమధ్య నాట్యమాడి హేరోదును
సంతోషపరచెను 7గనుక–ఆమె ఏమి అడిగినను ఇచ్చెదనని అతడు ప్రమాణపూర్వకముగా
వాగ్దానము చేసెను. 8అప్పుడామె తనతల్లిచేత ప్రేరేపింపబడినదై – బాప్తిస్మమిచ్చు యోహాను
తలను ఇక్కడ పళ్లెములో పెట్టి నా కిప్పించుమని యడిగెను. 9రాజు దుఃఖపడినను తాను
చేసిన ప్రమాణము నిమిత్తమును, తనతో కూడ భోజనమునకు కూర్చున్న వారి నిమిత్తమును
ఇయ్యనాజ్ఞాపించి 10బంట్రౌతును పంపి చెరసాలలో యోహాను తల గొట్టించెను.
11వాడతని తల పళ్లెములోపెట్టి తెచ్చి ఆ చిన్నదానికిచ్చెను; ఆమె తన తల్లియొద్దకు దాని
తీసికొని వచ్చెను. 12అంతట యోహాను శిష్యులు వచ్చి శవమును ఎత్తికొనిపోయి పాతిపెట్టి
యేసునొద్దకువచ్చి తెలియజేసిరి.**

లేఖన భాగములోని ఈ సంగ్రహము నిక్షిప్తమై యుండి తటాలున జ్ఞప్తికి వచ్చుచున్న ఒక జ్ఞాపకమై యున్నది, మరియు యేసు, మృతులలో నుండి లేచిన బాప్తిస్మమిచ్చు యోహాను

మొదట పట్టబడి చెరసాలలో వేయబడినాడు (4:12); మరియు చెరసాలలో ఉండిన కొన్ని దినములలోనే తన శక్తినంతా కోల్పోయినవాడై, "రాబోవువాడవు నీవేనా?" అని యేసును అడుగుటకు తన శిష్యులను ఆయన యొద్దకు పంపించాడు (11:1–6). హేరోదు జన్మ దినాన జరిపింపబడిన విందు సమయంలో, సలోమె అనగా హేరోదియ కుమార్తె చేసిన మనవి మూలమున యోహాను తల గొట్టింపబడినది (14:3–12). భయానకమైన ఈ జ్ఞాపకము చేత వేధింపబడుచున్నవాడై, యేసు, మృతులలో నుండి లేచిన యోహానే అని హేరోదు భావించాడు (14:1, 2).

ఈ వచనములు యేసు క్రీస్తు యొక్క అన్యాయపు మరణమునకు ముందుఛాయగా కూడ ప్రయోజనపడవచ్చును. డగ్లస్ ఆర్. ఏ. హేర్ యొక్క ఆలోచన ఈ క్రింది విధముగా నున్నది:

> వేదాంతశాస్త్రపరంగా, కథ యేసు క్రీస్తు శ్రమలను ఒక ఎదురుచూపుగా పనికివచ్చుచున్నది. యోహాను వలెనే, యేసు ఈ లోకము యొక్క రాజకీయ నాయకుల అసంతుష్టికి గురియై హతమార్చబడనై యున్నాడు. ఈ సమానాంతరము ఆయన ఆరోహణమైన పిదప యేసు తన ముగ్గురు శిష్యులతో చేయనై యుండిన సంభాషణలలో ఒక ప్రధానాంశమగును (17:9–13).[8]

**వచనములు 3, 4**. యోహానును **పట్టుకొని బంధించి చెరసాలలో వేయించి** యుండెనని మత్తయి రచించుచున్నాడు. జోసీఫస్ రచనల ప్రకారము, **యోహాను బంధింపబడిన** స్థలము మఛైరస్,[9] మృత సముద్రమునకు తూర్పున నున్న ఒక కోటయై యుండినది (11:2పై గల వ్యాఖ్యానము చూడు).

హేరోదు యోహానును బంధించుటకుగల ప్రోత్సాహకము, అతని వైవాహికేతర సమస్యలై యున్నవి. హేరోదు, నబాతియను పాలించుచుండిన రాజైన నాలుగవ అరెత (2 కొరింథీయులకు 11:32 చూడు) యొక్క కుమార్తెను మొదట వివాహమాడి యుండెను. ఇది బహుశా ఒక రాజకీయ సంధి సంబంధములో జరిగిన వివాహమై యుండి, పదిహేను సంవత్సరములకు పైబడిన కాలము కొనసాగినది. అటుతరువాత, హేరోదు, **తన సహోదరుడైన ఫిలిప్పు భార్యయైన హేరోదియతో ప్రేమకలాపములలో చిక్కుకొన్నాడు.**

మొదటి హేరోదు ఫిలిప్పు[10] తీర ప్రాంతములో నుండిన పాలస్తీనా పట్టణములలోని ఒక పట్టణములో ఒక ఏకాంత పౌరుడుగా నివసించినట్లు స్పష్టమగుచున్నది. రోమా పట్టణమునకు వెళ్లుచుండిన మార్గములో, హేరోదు అంతిపయ, ఫిలిప్పు మరియు అతని భార్య హేరోదియ యొద్ద బసచేసాడు. ఆ సమయంలో ఏర్పడిన సన్నిహితమునుబట్టి హేరోదియను వివాహమాడగోరుచున్నాడని హేరోదు ప్రతిపాదించాడు, అందుకామె ఫిలిప్పును విడచిపెట్టి అతడు రోమా పట్టణము నుండి తిరిగి వచ్చునప్పుడు అతనితో కూడ వెళ్లుటకు అంగీకరించినది. అయితే హేరోదు తన మొదటి భార్యకు విడాకులియ్యవలసినదేనను షరుతుపై ఆమె ఈ ఒప్పందము చేసికొన్నది.[11]

ఈ సంఘటనల పరంపరలు కీర్తి ప్రతిష్ఠలకు భంగము కలిగించునవిగాను, మోషే ధర్మశాస్త్రమునకును రోమా ప్రభుత్వ చట్టమునకును విరోధమైనవియునై యుండినవి. విడాకులిచ్చి గాని, మామూలుగా గాని వారి వారి భర్తలను విడచిపెట్టుటకు రోమా ప్రభుత్వ శాసనము స్త్రీలను అనుమతించలేదు (రోమీయులకు 7:2, 3). యూదులలో, విడాకులు

పురుషుల విశిష్టాధికారముగా పరిగణింపబడినది.[12] ఏదిఏమైనా, ధనిక స్వామ్య వర్గమువారిలో, యూదా స్త్రీలు కొందరు అలవాటును అభ్యసించుచుండిరి, సరికదా ఇదే అలవాటు ఇతరులనేకులకు సోకి, రోమా దేశ సమాజములలో మరి ఎక్కువ సర్వసామాన్యమైపోయింది. దీనికి అదనంగా, హేరోదు హేరోదియతో కలిగియుండినసంబంధము, ఒకే కుటుంబ సభ్యుల మధ్య (తోడబుట్టినవారితో) గల లైంగిక సంబంధమయ్యింది, ఇది మోషే ధర్మశాస్త్రము ప్రకారము బహు ఖచ్చితముగా నిషేధింపబడినది. ఒకడు తన సహోదరుని భార్యను వివాహమాడుట, వాని సహెూదరుడు మరణించి, వానికి కుమారుడు లేనప్పుడు మాత్రమే మోషే ధర్మశాస్త్రములో అనుమతింపబడినది (లేవీయకాండము 18:16; 20:21; ద్వితీయోపదేశకాండము 25:5–10; మత్తయి 22:24 చూడు). ఈ హేతువులకు సంబంధించినంతవరకు, జోసీఫస్ ఇలా వ్రాయుచున్నాడు "మన దేశ నియమముల భావాలను తన ఇష్టమొచ్చినట్లు తారుమారు చేసి, తన భర్త యింకా బ్రతికియుండగానే బాధ్యతను హేరోదియ తనపై వేసుకొన్నది."[13]

వ్యభిచారపూరితమైనది మరియు వావివరసల్లేని లైంగిక సంబంధముతో కూడినదైన ఈ వివాహమునుబట్టియే బాప్తిస్మమిచ్చు యోహాను హేరోదును అతని ముఖము యెదుటనే ఆక్షేపించాడు. **నీవు ఆమెను ఉంచుకొనుట నీకు న్యాయము కాదని** ప్రవక్త హేరోదును పదే పదే హెచ్చరించాడు. హేరోదు మరియు హేరోదియ చేయుచుండిన పాపమును ఎదుర్కొనుటలో యోహానుకుండిన ధైర్యము, పాత నిబంధనలోని రాజైన అహబు మరియు రాణియైన యెజెబెలు నెదుర్కొనుటలో ఏలియాకుండిన ధైర్యముతో పోల్చబడవచ్చును (1 రాజులు 21:19–24). ప్రాచీన ప్రపంచంలో, ఏకాంత పౌరులకు ఈనాడు పాశ్చాత్య సమాజములు ఆనందానుభూతి చెందుచున్న వాక్స్వాతంత్ర్యము లేకుండినది. ఈ దంపతుల వైవాహిక జీవితము గూర్చి యోహాను అభివ్యక్తము చేసిన ఆక్షేపణ, మొదట అతడు చెరసాలలో వేయబడుటకును, చివరకు తల గొట్టింపబడుటకును దారితీసినది. మత్తయి, ఈ సంఘటనల అనేక వివరములను మనకు తెలియజెప్పుచుండగా, మార్కు వాటి గూర్చిన సంపూర్ణమైన స్పష్టీకరణమును సమకూర్చుచున్నాడు (మార్కు 6:17–29).

**వచనము 5.** యోహాను తల గొట్టింపవలెనని హేరోదు కలిగియుండిన కోరికను మత్తయి నొక్కివక్కాణించుచున్నాడు: **హేరోదు ఇతని చంపగోరినప్పటికిని, జనసమూహముకు భయపడెను, ఏలయనగా వారు యోహానును ఒక ప్రవక్తయని యెంచుచుండిరి.** అతని పాపము గూర్చి యోహాను చేసిన ఖండననుబట్టి హేరోదు వెనుకంజవేసాడు గనుక సందేశము అణచివేయబడునట్లు సందేశకుని చంపుటకు ఇష్టపడుచుండెను. ఏదిఏమైనా, ప్రజానీకము యోహానును ఒక ప్రవక్తయని యెంచినందు వలన (3:5, 6; 11:7–15; 21:26), అన్యాయమైన ఉరితీయుటనుబట్టి, అల్లరితో కూడిన తిరుగుబాటు కలుగుటకు అతడు కారణము కాకుండునట్లు తగు జాగ్రత వహించాడు.

మార్కు వ్రాసిన సువార్తలో, యోహాను ఉరితీయబడవలెనని హేరోదియ కోరుచుండిన విషయము కొట్టవచ్చినట్లు తెలియజెప్పబడినది. ఆమె హేరోదును వివాహమాడిన విషయము గూర్చి యోహాను చేసిన ప్రకటనను ఆమె విన్నప్పుడు, ఆమె అత్యాగ్రహము నొంది, అతని మీద పగపట్టి, అతని చంపింపగోరినది (మార్కు 6:19). యోహాను మరియు ఆ కాలమందలి అధికసంఖ్యాక ప్రజలలో యోహానుకుండిన ప్రజాధారణ గూర్చి అతడు భయపడినందువలన

వెనుకదీసాడు, కానీ లేదంటే, హేరోదియ కోరికను హేరోదు తత్క్షణమే మన్నించేవాడే (మార్కు 6:20). హేరోదు తొల్దొలుత హేరోదియను మరులుగొలిపినను, చివరకు ఆమె అతనిని తన స్వప్రయోజనము కొరకు ప్రయోజనము గావించుకొన్నది.

ఈ రెండు సువార్తల మధ్య ఎటువంటి పరస్పర విరుద్ధము లేదు; అవి మానవ సంబంధములలోను, ప్రోత్సాహకములలోను గల జటిలతను సామాన్యముగా వెల్లడిపర్చుచున్నవి. తేటగా హేరోదు మనస్సులో యోహాను గూర్చినవి తికమకపడుచుండిన ముబావపు టాలోచనలుండిన. ఒక ఆలోచన, ప్రవక్తను అణచివేయుమని చెప్పుచుండగా, మరొక ఆలోచన యోహాను బోధల చేత ఆకర్షింపబడింది (మార్కు 6:20). పర్యవసానములు ఏమైయుండునో యని సంకోచించకుండానే, సత్యమును నిర్మొహమాటముగా మాటలాడుటకు యోహాను కలిగియుండిన ధైర్యమునుబట్టి హేరోదు యోహానును ప్రశంసించుచుండెనని విల్యమ్ హెండ్రిక్సెన్ తలంచాడు. ఈ ధైర్యము, రాజైన హేరోదు తన రాజభవన ధర్మదర్బారు విశాల ప్రాంగణములో విలక్షణముగా కనుగొనిన పొగడ్తలకు నిస్సందేహముగా తీవ్రమైన తారతమ్యములో ఉండినది.[14] దీనికి సమానాంతరముగా నున్న విషయమొకటి అనగా, అపొస్తలుడైన పౌలు బోధించుచుండిన సందేశము ఫేలిక్సునకు భయము కలిగించుచుండినదైనప్పటికిని, పౌలు మాటి మాటికి బోధించుచుండగా వినవలెనని గవర్నరు ఫేలిక్సు ఎంతో కోరుకొనుచుండిన సందర్భము అపొస్తలుల కార్యములలో కనబడును (అపొస్తలుల కార్యములు 24:24–26).

**వచనము 6. హేరోదు జన్మదినోత్సవము** వచ్చినప్పుడు హేరోదియకు యోహానును హతమార్చగల తరుణము లభించినది. యూదులు తమ జన్మదినములను అంత అట్టహాసంగా జరుపుకొనుచుండెడివారు కాదు,[15] కానీ హేరోదులందరు సంపూర్తిగా హెల్లేనీయుల మతాభిమానులయ్యారు, గనుక ఇటువంటి వేడుకలు వారి మధ్య సర్వసామాన్యమైపోయినవి.[16] మార్కు సువార్త ప్రకారము, హేరోదు “తన ప్రధానులకును సహస్రాధిపతులకును గలిలయదేశ ప్రముఖులకును విందు చేయించెను” (మార్కు 6:21). యోహాను చెరసాలలో బంధింపబడుట, అటుతరువాత ఆతడు మరణించుట మఖైరస్‌లో సంభవించి యుండినట్లుయితే (జోసీఫస్ చెప్పినట్లుగా), హేరోదు విందుకు హాజరగుచుండిన అతిథులలో కొందరు ఈ విందులో పాల్గొనవలెనంటే, గలిలయ నుండి పెరియ వరకు ప్రయాణం చేయవలసి యుండినది. రాజభవనముండిన కోటలో జరిపింపబడిన గొప్ప గొప్ప విందుల విషయంలో ప్రయోజనపడిన ఒక విందు గదితో సంబంధము కలిగియుండినది దాని చుట్టూర స్తంభములున్న ధర్మదర్బారు ప్రాంగణమొకటి ఉండినట్లు మఖైరస్‌లో చేయబడిన త్రవ్వకములు విశదంగా బయలుపర్చినవి.[17]

హేరోదు ఏర్పాటుచేసిన విందు అన్ని విధములలోను అన్యమతారాధికులు చేసికొను ఏర్పాటులు కలిగియుండినది. ద్రాక్షారసము అవసరమైన దాని కంటే ఎక్కువే అందుబాటులో ఉండినది. అర్ధనగ్న వస్త్రధారణ గల స్త్రీలు వచ్చిన అతిథులను పురికొలుపు విధంగా నాట్యమాడుచు వారికి వినోదము కలిగించుచుండిరి. ఇటువంటి వేశ్యాలోలత్వములో ఒక భాగముగా, **హేరోదియ కుమార్తె వారి మధ్య నాట్యమాడినది.**[18] రాజ కుటుంబమునకు చెందినవారొకరు ఒక అవినీతిమయమైన నాట్యగత్తెగా మద్యముతో మత్తులైయుండిన పురుషుల ముందర అగుపించుట, అది యుక్తముకానిదై యుండును

(ఎస్తేరు 1:10–12 చూడు). అట్లయినప్పటికిని, తన సొంత కుమార్తెను తన స్వార్థ ప్రయోజనం, తన దుర్మార్గపు కపటోపాయములను నెరవేర్చుట కొరకు వినియోగించుటకు హేరోదియ సంకోచించలేదు.

హేరోదియ కుమార్తె యొక్క నామధేయమును పరిశుద్ధ సత్యవేదము బయలుపర్చుట లేదు, కానీ ఆమెను "సలోమె"గా జోసీఫస్ గుర్తించాడు. ఆ యౌవన బిడ్డ యొక్క తండ్రి, హేరోదియ విడాకులిచ్చిన మొదటి ఫిలిప్పు.[19] విచ్చలవిడిగా నిర్వహింపబడుచుండిన ఈ విందు కొనసాగుచుండిన సమయంలో, ఈ అమ్మాయి బహుశా పదమూడు–పదిహేను సంవత్సరముల వయస్సులో ఉండియుండును.[20] 11వ వచనంలో, ఆమె "చిన్నది" (*korasion*) అని సంబోధింపబడి యున్నది. పన్నెండేళ్ల వయస్సులో యుండిన, యాయీరు కుమార్తె విషయంలో వినియోగింపబడిన పదము ఇదే (9:24, 25; మార్కు 5:42). సలోమె తన సొంత తల్లి చేత నేర్పుతో సంభాళింపబడియుండగా, ఆమె బొత్తిగా కాపట్యరహిత కన్నెపిల్లయై యుండిన దానిగా యెంచబడకూడదు. ఆ చిన్నది, ఎంతైనా, ఆ నాటి సంస్కృతి ప్రకారము, వివాహ వయస్సు వచ్చిన స్త్రీకి ఉండవలసిన యుక్తవయస్కురాలై యుండినది.[21] వేడుక తరువాత ఎన్నో యేళ్లు గడువక మునుపే, సలోమెను ఆమె బాబయ్యయైన రెండవ ఫిలిప్పు (చతుర్థాధిపతి) వివాహమాడాడు. క్రీ.శ. 34లో ఈయన మరణించిన తరువాత. ఆమె సమీపజ్ఞాతియైన అరిస్టోబ్యులస్ ఆమెను వివాహమాడాడు.[22]

**వచనము 7.** సలోమే చేసిన నాట్యము, **ఆమె ఏమి అడిగినను ఇచ్చెదనని అతడు ప్రమాణపూర్వకముగా వాగ్దానము చేయునంతగా హేరోదును రెచ్చగొట్టినది**. ఇంకా నిర్దిష్టముగా చెప్పుకొంటే, "అతని రాజ్యములో సగము మట్టుకు" ఇచ్చెదనని వాగ్దానము చేసాడు (మార్కు 6:23). మార్కు వ్రాసిన సువార్తలో గల ఈ వ్యక్తీకరణము అలంకారి–కంగా అనువదింపబడవలెనే కానీ అక్షరార్థముగా కాదను సంగతి రెండు ఆధారాలనుబట్టి స్పష్టమగుచున్నది. మొదటిది, హేరోదు గలిలయ మరియు పెరియ ప్రాంతములను రోమా ప్రభుత్వ నియుక్తుడుగా పరిపాలించాడు గనుక అతడు తన పరిపాలన సరిహద్దులలో ఉన్న ప్రాంతమును మరొకరికి ఇవ్వలేకపోయాడు. రెండవది, ఈ లోకోక్తి అందరికి సామెతయై యుండినది. పర్షియా దేశ రాజు అహష్వేరోషు అనేక శతాబ్దముల క్రితం ఎస్తేరుకు ఇటువంటి ప్రతిపాదననే చేసాడు (ఎస్తేరు 5:3; 7:2). అదేవిధముగా, ఈ పదజాలము, హేరోదు సలోమెకు ఒక అత్యంత ఉదారమైన బహుమానమును ఇచ్చుటకు ప్రతిపాదించుచుండెనను అర్థమునిచ్చినది. "ప్రమాణము" అను పదము 7వ వచనంలో ఏక వచనములో ఉండగా, అదే పదము 9వ వచనంలో బహువచనంలో (NIV; NASB చూడు) ఉన్నది. అనగా, హేరోదు ఆమెకు తన ప్రతిపాదనను ఒకటి కంటె ఎక్కువ సార్లు చేసాడని మరొక మాటలో చెప్పుకొనవచ్చును (మార్కు 6:22, 23).

**వచనము 8.** ఈ సమయంలో, సలోమె తన తల్లిని సంప్రదించుటకు విందు గదిలో నుండి వెళ్లిపోయినది (మార్కు 6:24). బహుశా హేరోదియ స్త్రీలందరితో కలిసి మరొక సమీప గదిలో విందారగించుచుండి యుండవచ్చును. తన కుమార్తె నాట్యమాడునట్లు హేరోదియ ఆమెను బలవంతము చేసినదను విషయము అంత ప్రశ్నార్థకంగా లేదు. ఆమె భర్త సంతోషించును గనుక ఏదో ఒక అనాలోచితమైన వాగ్దానము చేయుననియు నమ్ముచు, సలోమె హేరోదు యెదుట నాట్యమాడునట్లు ఆమెను పంపించినది. ఆమె సూచన

మేరకు సలోమె నాట్యమాడినది, హేరోదు వాగ్దానము చేసాడు, గనుక సలోమె వచ్చి ఆ విషయమును నివేదించుచు, ఆమె ఏమి అడుగవలెనో యని తన తల్లిని అడిగినది. తల్లి ఇచ్చిన సమాధానము ప్రకారము ఆమె ఎంపిక ఏమిటో తన సవితి తండ్రికి తెలియజెప్పుటకు సలోమె తత్క్షణమే అతని యొద్దకు తిరిగి వచ్చినది (మార్కు 6:25).

**అప్పుడామె తన తల్లి చేత ప్రేరేపింపబడినదై, బాప్తిస్మమిచ్చు యోహాను తలను ఇక్కడ పళ్లెములో పెట్టి నాకిప్పించుమని యడిగెను.** వాస్తవమునకు, అది ఏదో ముఖ్యమైన ఆహారపుటంశమై యున్నట్లు, యోహాను తల పళ్లెములో పెట్టి ఆమెకు ఇప్పించబడవలెనని ఆమె ఒక క్రూరమైన మనవి చేసినది. "పళ్లెము" (*pinax*), మాంసము వడ్డించుటకు వినియోగింపబడిన ఒక పెద్ద, చదునైన పాత్రయై యుండినది. గ్రీకు పదము *pinax* ప్రథమమందు ఒక కర్ర పలకను, అటుతరువాత ఒక కర్ర పాత్రను సూచించినది.[23] హేరోదు చేసిన వాగ్దానమునకును సలోమే చేసిన మనవికని మధ్య ఉండుటకు సాధ్యమగు ఒక సమానాంతరమును జాన్ లైట్‌ఫుట్ గమనించాడు:

> హేరోదు యొక్క వాగ్దాన రూపము "అనాలోచనాపూరితమైనదై" యుండినట్లయితే, అది చాలా సాధారణమై యుండినది, ఆ చిన్నది చేసిన మనవి, చాలా అన్యాయముతో కూడినదే అయినా, చాలా ఔచిత్యమైనదై యుండినది, రాజు చేసిన వాగ్దానమునకు సమాధానము నిచ్చినది; అది, "నేను ఏమి అడిగినా, దానిని నీవు నాకు ఇచ్చెదవని నీవు నీ తల మీద చెయ్యివేసి ఒట్టుపెట్టుకొన్నావు; అలాగైతే, బాప్తిస్మమిచ్చు యోహాను తలను నాకు ఇమ్ము" అని ఆమె చెప్పవలసి యుండినట్లున్నది.[24]

కక్షసాధింపు మనస్సుగలదై యుండిన తన తల్లితో సహకరించుట ద్వారా, సలోమె తాను చేసిన తప్పునుబట్టి హేరోదు నుండి మరి ఎక్కువ ఉదారమైన బహుమానమును పొందగల ఒక తరుణమును నష్టపోయినది.

**వచనము 9.** సలోమె మనవిని రాజు విన్నప్పుడు, ఇటువంటి **వాగ్దానము** చేసినందునుబట్టి బహుగా **దుఃఖపడ్డాడు.** సమస్య అంతా హేరోదు చేసిన వాగ్దానమునకు మాత్రమే సంబంధించినదై యుండినట్లయితే, అతడు సలోమె చేసిన మనవిని కాదనగలవాడై యుండెను లేదా ఆమె ఏదైన మరొక మనవి చేయవచ్చునని చెప్పగలవాడై యుండెను. ఎంతైనా, ఆమె ఒక అమాయకుని మరణము కొరకు మనవి చేసినది. ప్రజలను వారు చేసిన ప్రమాణముల నుండి, గొప్ప చెడును కలుగజేయని వాగ్దానముల నుండి, వారిని విడుదల గావించుటకు యూదా మత బోధకులు మార్గములను అన్వేషించారు. హేరోదు తన వాగ్దానమును తప్పియుండినట్లయితే, అనేకులు అతనిని విమర్శించెడివారు కాదు ఏలయనగా అది ఒక అమాయకుడైన మనిషి ప్రాణమును తీసివేసినట్లౌతోంది (1 సమూయేలు 25:22, 34 చూడు).[25]

అట్లయినప్పటికిని, హేరోదు తన వాగ్దానమును నిలుపుకొనకుండినట్లయితే, ప్రజలకు అతనియందున్న నమ్మకమును అతడు కోల్పోవును, తత్ఫలితంగా ఎవరి నుండైతే అతనికి ఆలంబనము అత్యావశ్యకమై యుండినదో వారు అట్టి ఆలంబనమును యిక మీదట అందించరు. ఇంతకు మునుపు గమనింపబడినట్లుగా, **విందులకు వచ్చిన అతిథులలో** "తన ప్రధానులు మరియు సహస్రాధిపతులును, గలిలయదేశ ప్రముఖులును" ఉండిరి (మార్కు 6:21). "విందు అతిథులు" అని అనువదింపబడిన గ్రీకు అసమాపక

క్రియా పదమును, "[తనతో కూడ] భోజనపు బల్లయొద్ద కూర్చున్నవారు" అని కూడ అనువదింపవచ్చును. ఈ అర్థము క్రియా పదము *sunanakeimai* నుండి ఉత్పన్నమగుచున్నది.

కొన్ని పర్యాయములు ఈ వచనములో **రాజు** అని హేరోదు అంతిపయ గూర్చి పేర్కొనబడిన పదముపై దృష్టి మరలించబడుతోంది. సాంకేతికపరంగా, హేరోదు ఒక "రాజు" కాడు. ఇదే అధ్యాయములో ఇంతకు మునుపు, ఆయన నిర్ధిష్టముగా "చతుర్థాధిపతి" అని గుర్తింపబడి యున్నాడు (14:1పై గల వ్యాఖ్యానమును చూడు). ఏదిఏమైనా, హేరోదును మత్తయి "రాజు" అని సంబోధించుట ప్రజలలో బాగా వ్యాప్తిలో నున్న వినియోగమును ప్రతిబింబించుచున్నది. మత్తయి వినియోగించుచున్న బిరుదు ఒక పొరపాటుగా ఎంచబడకూడదు.

ఆసక్తికరంగా, "రాజు" అను బిరుదు కొరకు గల కోరిక హేరోదు మరియు హేరోదియ పతనమునకు దారి తీసినది. మొదటి అగ్రిప్ప, అరిస్టోబ్యులస్ కుమారుడు మరియు హేరోదియ యొక్క మారుతల్లి కుమారుడు, ఫిలిప్పు పరిపాలించుచుండిన ప్రాంతమునకు రాజుగా నియామకము చేయబడినప్పుడు, ఆమె అసూయతో అగ్రహము చెందినదయ్యింది. అతడు తనతో కూడ పయనించునట్లు తన భర్తను బలవంతముచేసి, చక్రవర్తి కేలిగ్యుల హేరోదుకు కూడ "రాజు" అను బిరుదునివ్వవలెనని ఒప్పించ ప్రయత్నించుటకు క్రీ.శ. 39లో ఆమె రోమా పట్టణమునకు వెళ్లినది. ఏదిఏమైనా, ఇదే సమయంలో, అగ్రిప్ప, కేలిగ్యుల యొక్క పాత స్నేహితుడై యుండినవాడు, హేరోదు పార్తీయులతో చెయ్యి కలిపాడని చక్రవర్తికి ఒక వర్తమానము పంపాడు. గనుక కేలిగ్యుల అతని మాటను నమ్మి, తదనుగుణంగా హేరోదును దేశబహిష్కరణ గావించాడు. హేరోదియ కూడ తన భర్తతోనే వెళ్లుటకు ఎంపికచేసుకొన్నది. దేశబహిష్కరణ గావింపబడిన ఈ దంపతులు వెళ్లిన చోట్లను గూర్చి వ్రాస్తూ జోసీఫస్ రెండు వెవ్వేరు స్థలములను, గౌల్ మరియు స్పెయిన్, పేర్కొన్నాడు. వక్రోక్తిగా, గలిలయ మరియు పెరియలోని హేరోదు యొక్క పరిపాలనా భూభాగము, అతని సిరిసంపదలతో సహ, అగ్రిప్పకు అప్పగింపబడినవి.[26]

**వచనము 10.** అనిష్టంగానే, అతని **తల పళ్లెములో పెట్టి తన యొద్దకు తెమ్మని** ఆజ్ఞాపించి (మార్కు 6:27), హేరోదు బంట్రౌతులను పంపి, చెరసాలలో యోహాను తల గొట్టించాడు. హేరోదు రోమీయుల చేత నియమితుడై యుండెను గనుక, అతడు ఉరిశిక్ష విధించు హక్కు కలిగియుండెను. ఏదిఏమైనా, తీర్పు జరిపించకుండానే ఒకని ఉరితీయుట, అది యూదుల చట్టమునకు విరుద్ధమైనదై యుండెను. తల గొట్టించుట ద్వారా ఉరితీయుట కూడ యూదుల చట్టమునకు విరుద్ధమైనదై యుండెను. ఏలయనగా అట్టి చర్య ఒక అవమానకరమైన మరణ రూపమై యున్నదని ఎంచబడినది.[27]

బాప్తిస్మమిచ్చు యోహాను మరణమును గూర్చిన ఉపాఖ్యానము యేసు కొండ మీద చేసిన ప్రసంగములో వాటికి విరోధముగా ఉపదేశించిన అనేక పాపములను సోదాహరణముగా చిత్రీకరించుచున్నది: కామము/వ్యభిచారము, విడాకులు, ఒట్టుపెట్టుకొనుట, మరియు కోపము/నరహత్య (5:21–37). ఈ ఉదంతము చరిత్ర పుటలలోని చర్యలలో అత్యంత అమానుషమైనదై యున్నది.

**వచనము 11.** హేరోదు జారీ చేసిన ఆజ్ఞ అమలు చేయబడినప్పుడు, అతడు

యోహాను **తలను** ఒక పళ్లెములో పెట్టి సలోమెకు ఇచ్చాడు. ఆ **చిన్నది** ఆ బహుమానమును వెంటనే తన **తల్లికిచ్చెను**. ఈ సందర్భములో హేరోదియ ఎలా ప్రతిస్పందించినదో పరిశుద్ధ సత్యవేదము బయలుపరచుట లేదు, కానీ ఆమె ఆ బహుమానమును సంతోషముతో అంగీకరించినదనుటలో ఎటువంటి సందేహమైనను లేదు. ఒకడు తన శత్రువు యొక్క తలను గూర్చి ఆనందించుట గ్రీకు–రోమీయ ప్రపంచంలో అసాధారణమైన అంశమేమీ కాదు.[28]

**వచనము 12.** యోహాను **శిష్యులు** (9:14; 11:2 చూడు) అతని మరణమును గూర్చి తెలిసికొనినప్పుడు, శవమునకు చేయవలసిన సరైన సత్కారములు చేసి ఆ మీదట సమాధి చేయునట్లు వారు వచ్చి **ఆ దేహమును తీసికొనిపోయిరి**. ఎంతో దుఃఖముతో వారు దానిని సమాధిలో ఉంచిరి (మార్కు 6:29). ఒకనికి గౌరవపూర్వకముగా సమాధిచేయుట యూదులలో ఒక ఉదారతతో కూడిన ప్రాముఖ్యమైన చర్యయై యుండినది (యోహాను 19:38–42; అపొస్తలుల కార్యములు 8:2).

ఇచ్చట “శవము” అని అనువదింపబడిన గ్రీకు పదము సామాన్యమైన పదము *sōma* కాదు, కానీ *ptōma* అయియున్నది. ఈ పదము “నశించిన దేహమును” సూచించుచున్నది (14:12; 24:28; మార్కు 6:29; 15:45; ప్రకటన 11:8, 9).[29]

శిరచ్ఛేదనము గావింపబడిన యోహాను యొక్క శవమును సమాధిలో ఉంచిన తరువాత, ఆయన శిష్యులు **యేసు నొద్దకు వచ్చి తెలియజేసిరి.** యోహాను మరణము గూర్చి యేసునకు తెలియజెప్పుటకు మాత్రమే కాదు, కానీ ప్రభువు యెడల వారు కలిగియుండిన ప్రభుభక్తిని కనుపరచు నిమిత్తము కూడ యోహాను శిష్యులు యేసు నొద్దకు వెళ్లారని జే. డబ్ల్యు. మెక్‌గార్వే భావించాడు. యేసు ఒక రాజ్యమును స్థాపించునని వారెరిగియుండిరి, గనుక యేసు స్థాపించు రాజ్యము హేరోదు రాజ్యమును పడద్రోయునని వారు నమ్మియుందురు.[30] ఈ పునఃనిర్మాణము, తరువాతి విభాగములో తెలియజెప్పబడినవారి, అనగా యేసు క్రీస్తు చేత అద్భుతకరంగా ఆహారము పెట్టబడినవారి జాతీయతావాద స్ఫూర్తికి అనుగుణ్యముగా ఉంటున్నది (యోహాను 6:15 చూడు). యోహాను శిష్యులు యేసు నొద్దకు ఈ విధముగా వచ్చుట యేసు యోహాను యొద్దకు చెప్పి పంపిన సమాధానమునకు సంతృప్తిని కలుగజేయుచున్నదని సూచింపవచ్చును (11:1–6). దీనిని నిశ్చయపర్చుకొనుటకు, యోహాను తన మరణానంతరము సహితము, ప్రజలను యేసు నొద్దకు నడిపించుట ద్వారా తన వంతు పాత్రను నెరవేర్చాడు.

### ✧✧✧✧✧ పాఠములు ✧✧✧✧✧

### హేరోదు వివాహము (14:3, 4)

హేరోదు హేరోదియను వివాహమాడుట, ఒకే కుటుంబ సభ్యుల మధ్య (తోడబుట్టిన వారితో) ఏర్పడిన లైంగిక సంబంధమును చూపించుచున్న స్పష్టమైన సంగతై యున్నది, దీనిని ధర్మశాస్త్రము నిషేధించినది (లేవీయకాండము 18:6–18; 20:21). ఈ విషయమును యోహాను ఖండించిన సందర్భములో ఈ సత్యము నిశ్చయముగ నిగూఢమై యుండినది, కానీ అందులో వ్యభిచారమును గూర్చిన ఆరోపణ కూడ ఉండినది. హేరోదు

తన సహోదరుని భార్యను వివాహమాడాడు. అదే ఒక వ్యభిచారము, అది దేవుని చేత పాత నిబంధనలోను, క్రొత్త నిబంధనలోను ఖండించబడినది (నిర్గమకాండము 20:14; మత్తయి 19:1–10).

ఒకే కుటుంబ సభ్యుల మధ్య (తోడబుట్టిన వారితో) ఏర్పాటు మరొక లైంగిక సంబంధము గూర్చి చెప్పుచు (1 కొరింథీయులకు 5:1–13), తన తండ్రి భార్యను ఉంచుకొనిన కొరింథీ పట్టణ వాస్తవ్యుడు "జారత్వము" (KJV) లేక "లైంగిక దుర్నీతి" (NIV) విషయంలో దోషియై యున్నాడని పౌలు చెప్పాడు. "జారత్వము" (*porneia*) వ్యభిచారము కూడ కలిసియున్న ఒక విశాలమైన పదమై యున్నది.

తన భర్త యింకను బ్రతికి యున్నప్పుడే మరొక పురుషుని వివాహమాడు స్త్రీ "వ్యభిచారిణి" యగునని పరిశుద్ధుడైన పౌలు రోమీయులకు సెలవిచ్చాడు (రోమీయులకు 7:2, 3). ఈ ప్రకటన స్వయంవిదితమైనదై యున్నది. సజీవుడై/సజీవురాలై యున్న దాంపత్య జీవిత భాగస్వామిని కలిగియుండియు, అట్టి పురుషుడు లేదా స్త్రీ మరొక వివాహము చేసికొనిన యెడల, అతడు లేక ఆమె వ్యభిచారము చేసిన దోషి యగును. వివాహము చేసికొనువారు విడాకులిచ్చుటకును, మరొక వివాహము చేసికొనుటకును లేఖనానుసారమైన హేతువు కలిగియుంటే తప్ప, వారు ఖచ్చితంగా వ్యభిచార దోషులే, ఇది నిజము (19:9).

### సలోమె చేసిన నాట్యము మరియు నాట్యమాడుట (14:6)

సలోమే చేసిన నాట్యము సవివరముగా వర్ణింపబడనప్పటికిని, సౌందర్య పిపాసకు విందుచేయునదియు, లైంగికముగా పురుషులను రెచ్చగొట్టునదియునై యుండినదని ఆ సందర్భము దాని ధ్వనింపు నిచ్చుచున్నది. అనేక సంవత్సరముల వరకు, దాదాపుగా అన్ని సంఘములలోను నాట్యమాడుట బహిరంగముగా ఖండింపబడినది. గలతీయులకు 5:19–21లో గల మూడు మాటలు నాట్యమాడుటను ఖండించుచున్నవి. ఒకటి, "ఇంద్రియలోలుపత" (*aselgeia*) అని అనువదింపబడిన పదము, ఇది "అతివ్యామోహము, అధిక కామోద్రేకము, విచ్చలవిడితనము, శీలములేనితనము, అశ్లీలమైన శారీరక కదలికలు, స్త్రీపురుషులతో దుశ్శీలముగా ప్రవర్తించుట" అని అర్థమిచ్చుచున్నది. ఈ పదములకు సంబంధించిన చివరి రెండు అభివ్యక్తములు, అంతరాంతరాల్లో భావాలను దెలుపు కదలికలుగా గాని, నాట్యమాడు భాగస్వాములు బహు దగ్గరగా ఒకరి శరిరముతో మరొకరి శరీరము ఆనుకొని యున్నట్లుగా, ఈ రోజుల్లో చేయబడుచున్న నాట్యములలో అనేకమైనవాటిని ఖండించును. రెండవ గ్రీకు పదము *akatharsia* "అపవిత్రత" అని అనువదింపబడినది. క్షుద్రమైనదై యుండి, అపవిత్రమైన ప్రోత్సాహకముల నుండి తలెత్తు "నైతికముగా అవినీతిమయమైన స్థితిని" ఈ పదము సూచించుచున్నది.[31] మూడవ మాట, "తప్పతాగి తందనాలాడు" (*kōmos*) పరిస్థితిని సూచించు పదమై యున్నది. "సంగీతము మరియు నాట్యముతో కూడియున్నవై, మద్యముతో మత్తెక్కి విచ్చలవిడితనముతో అధోగతికి చేరుకొన్న విందులతో" ఈ పదము సంబంధము కలిగియుండినది.[32]

నాట్యము యొక్క నైతికతకు తీర్పు తీర్చబడునట్లు మూడు విషయాలు దోహదపడుచున్నవి. మొదటిది, ఈ నాట్యము లైంగిక అవినీతిని చిత్రీకరించుచున్నదా లేక ప్రోత్సాహించుచున్నదా? రెండవది, ఈ నాట్యము అసభ్యకరమైన వస్త్రధారణను

ప్రోత్సాహించుచున్నదా? (1 తిమోతి 2:9 చూడు.) మూడవది, ఈ నాట్యము ఒక అనైతికమైన వాతావరణములో చేయబడుచున్నదా? (రోమీయులకు 13:12, 13).

నాట్యమాడుటకు మునుపు, క్రైస్తవులు అనేక ప్రశ్నలను బహు జాగ్రత్తగా యోచింపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది: "ఇటువంటి నాట్యము నా మీద ఎటువంటి ప్రభావము చూపును?"; "ఇటువంటి నాట్యము ఇతరులపై ఎటువంటి ప్రభావము చూపును?"; "ఇటువంటి నాట్యములో పాల్గొనుట వలన ఒక క్రైస్తవుడనుగా/క్రైస్తవురాలిగా నా యొక్క మరియు క్రీస్తు సంఘము యొక్క పేరుప్రతిష్ఠల మీద ఎటువంటి ప్రభావము చూపును?" మొదలగు ప్రశ్నలు వేసుకొనవలెను.

---

సూచనలు

[1]R. T. France, *The Gospel According to Matthew,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 231-32. [2]Craig S. Keener, *A Commentary on the Gospel of Matthew* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1999), 397. [3]Josephus *Antiquities* 17.11.4; 18.4.6. [4]Michael J. Wilkins, "Matthew," in *Zondervan lllustrated Bible Backgrounds Commentary*, vol. 1, *Matthew, Mark, Luke,* ed. Clinton E. Arnold (Grand Rapids, Mich.: Zondervan, 2002), 88. [5]లేఖనములలోయోహానుతో సంబంధముగల ఒకే ఒక్క అద్భుతకార్యము అతని జననమునకు సంబంధించినదై యున్నది (లూకా 1). స్పష్టంగా, హేరోదు యేసును గూర్చి పైపై ఎరుక మాత్రమే కలిగియుండెను. లేదంటే, యోహాను యింకను బ్రతికి యుండినప్పటికే యేసు ప్రబోధించుచుండెననియు, అద్భుతకార్యములు చేయుచుండెననియు అతడు ఎరిగియుండెడివాడు. [6]J. W. McGarvey, *The New Testament Commentary*, vol. 1, *Matthew and Mark* (N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 128. [7]Jack P. Lewis, *A Commentary on the Gospel According to Matthew,* Part 2, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1976), 13; Josephus *Wars* 1.30.7 చూడు. [8]Douglas R. A. Hare, *Matthew,* Interpretation (Louisville: John Knox Press, 1993), 165. [9]Josephus *Antiquities* 18.5.2. [10]మొదటి హేరోదు ఫిలిప్పును, మరొక సహోదరుడైన రెండవ హేరోదు ఫిలిప్పు (చతుర్థాధిపతి) నుండి స్పష్టముగా గుర్తింపవలెను. అదనపు సమాచారము కొరకు Harold W. Hoehner, "Herodian Dynasty," in *Dictionary of Jesus and the Gospels*, ed. Joel B. Green and Scot McKnight (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 323-24 చూడు.

[11]Josephus *Antiquities* 18.5.1. అతని కుమార్తె చేత అమర్యాదగా చూడబడినందునుబట్టి మరియు ఇతర మనోవేదనలనుబట్టి, రాజైన అర్తెయు అటుతరువాత హేరోదు అంతిపయ సైన్యముపై దాడిచేసి వారిని ఓడించాడు. [12]వివాహము విషయమైనదైన దేవుని సృజనాత్మకమైన సంకల్పమును యేసు, దాంపత్య భాగస్వాముల మధ్య నుండు ఒక జీవితకాల నిబద్ధగా పునరుద్ధరించాడు (5:31, 32; 19:3-9). [13]Josephus *Antiquities* 18.5.4. [14]William Hendriksen, *New Testament Commentary: Exposition of the Gospel According to Matthew* (Grand Rapids, Mich.: Baker Book House, 1973), 587. [15]Josephus *Against Apion* 2.26; Mishnah *Abodah Zarah* 1.3. [16]ఉదాహరణ Josephus *Antiquites* 19.7.1 చూడు. [17]Wilkins, 89-90. [18]ఏదిఏమైనా, హేరోదు కుమార్తె హేరోదునకు రెచ్చగొట్టునది గాక, సుకుమారపు నాట్యముతో ఆహ్లాదము కలుగజేసినదనునది అసాధ్యమేమియు కాదు. Harold W. Hoehner, *Herod Antipas,* Society for New Testament Studies Monograph Series, 17 (Cambridge: Cambridge University Press, 1972), 156-57 చూడు. [19]Josephus *Antiquities* 18.5.4. [20]సలోమె పేర్కొనబడిన వయస్సు కంటె కొంచెము పెద్దదై యుండగా, ఆమె పన్నెండు మొదలుకొని పదునాలుగు సంవత్సరముల నడి వయస్కురాలై యుండునని హెూనర్ వాదించాడు. (Hoehner, 154–56.)

[21]అహెష్వేరోషు (Xerses) కొరకు వెదకబడిన అందమైన యౌవన కన్యకల గూర్చి, ఎస్తేరుతో సహా, పేర్కొనబడినప్పుడు సెప్టువజింట్‌లో *korasion* అను పదము ప్రయోగింపబడినది (ఎస్తేరు 2:2, 9). [22]Josephus *Antiquities* 18.5.4. [23]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian*

*Literature,* 3d ed., rev. and ed. Frederick W. Danker (Chicago: University of Chicago Press, 2000), 814; David Hill, *The Gospel of Matthew*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 244. [24]John Lightfoot, *A Commentary on the New Testament from the Talmud and Hebraica: Matthew-1 Corinthians*, vol. 2, *Matthew-Mark* (Oxford University Press, 1859; reprint, Grand Rapids, Mich.: Baker, 1979), 218; Mishnah S*anhedrin* 3.2 చూడు. [25]Keener, 401. [26]Josephus *Antiquities* 18.7.1, 2; *Wars* 2.9.6. [27]అదనపు సమాచారము కొరకు Keener, 401 చూడు. [28]Suetonius *Lives of the Caesars: Galba* 20; Tacitus *Annals* 14.57, 59, 64; Livy *History of Rome* 39.43.1-5 చూడు. [29]Bauer, 895. [30]McGarvey, 130.

[31]Bauer, 34. [32]Ceslas Spicq, *Theological Lexicon of the New Testament,* trans. and ed. James D. Ernest (Peabody, Mass.: Hendrickson Publishers, 1994), 2:354.